

జిల్లచెర్వులో జరిగిన మంచినీళ్ల పండుగ ఉత్సవాల్లో ప్రసంగిస్తున్న కలెక్టర్, చిత్రంలో ఎంఎల్ఏ కందాల ఉపేందర్‌రెడ్డి , ఎంఎల్‌సి తాతా మధు (వార్త 7లో)




మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
సోమవారం । 19 । జూన్ । 2023 । పేజీలు : 7


# ప్రగతి పథం.. స్తంభాద్రి రథం

**ఖమ్మం, జూన్ 18(మనం బ్యూరో) :**
ఖమ్మం నలుచెరుగులా ప్రగతి ముద్రలు కనిపిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీస్తున్నాయి. ఏ మారుమూల పల్లెకు వెళ్లినా స్వచ్ఛ మల్లెలు విరబూస్తున్నాయి. ప్రగతిలో పల్లె, పట్నాల రూపురేఖలు మారాయి. ప్రతి గ్రామంలో రైతు వేదికలు, వన నర్సరీలు, పల్లె, ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్యార్డులు దర్శనమిస్తున్నాయి. ఈ ప్రగతి చక్రంలోని మొదటి విభాగం సుడా. నాడు మురికికూపంతో కునారిల్లిన ఖమ్మం తెలంగాణకే రోల్ మోడల్‌గా నిలిచింది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ప్రణాళిక, పట్టుదలతో స్తంభాద్రి నగరంగా తీర్చిదిద్దారు.



2 లో

- సుడాతో మారిన అభివృద్ధి రూపురేఖలు
- దిగ్విజయంగా పూర్తయిన మూడేళ్ళ ప్రగతి కాలం
- మంత్రి అజయ్ కుమార్ చొరవతో దండిగా నిధులు మంజూరు
- ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ సారథ్యంలో పాలకవర్గం ప్రత్యేక ప్రణాళిక







# వానమ్మా.. వానమ్మా..!

మా పల్లె ఎదురుచూసేనమ్మ....
నీ జాడ తెలవక పాయెనమ్మ..
నైరుతి కోసం రైతుల ఎదురుచూపు
వర్షాల ఆలస్యంతో ముందస్తు సాగుకు గ్రహణం



**కరకగూడెం, జూన్ 18(మనం న్యూస్) :** పల్లె ఎదురుచూసేనమ్మ నీ జాడ తెలవకపాయనమ్మ ఓ వానమ్మా ఓ వానమ్మా ఒక్కసారి వచ్చిపోవమ్మా అనే జానపదాల పాటలకు అద్దం పడుతూ, పల్లె రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూపులు చూస్తున్నారు. ఎరువాక పౌర్ణమి వచ్చింది.. మృగశిర కార్తె పూర్తయి ఆరుద్ర కార్తె ప్రారంభమైన ఇప్పటికీ నైరుతి రుతు పవనాల పలకరింపు లేదు. తొలకరి పలకరింపు కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఫలితంగా ఆదిలోనే హంసపాదు అన్నచందంగా వానాకాలం సాగుకు గ్రహణం పడుతోంది. కాలం దాటుతున్నా నైరుతి రుతుపవనాల జాడ లేకపోవడం ఆశించిన మేర వర్షాలు పడే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్ నెల సగం అయిపోయినా ఎండలు మండుతుండటం వేడి గాలులు వీస్తుండటం అన్నదాతలను మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయి. 2015 నాటి కరువు పరిస్థితులు పునరావృత మవుతాయని చాలామంది అభిప్రాయపడుతున్నాయి.

**పొడిదుక్కుల్లోనే విత్తనాలు**

రోహిణి కార్తెలో విత్తనం నాటితే ఈ సమయంలో మొక్క మొలుస్తుందని, ఆ మొక్కలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండి చీడ పీడలను తట్టు కోవడంతో పాటు పంట దిగుబడులు కూడా గణనీయంగా వస్తాయని రైతులు నమ్ముతారు. ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ప్రారంభం కాగానే కరకగూడెం పరిధిలో గల రేగళ్ల, గొల్లగూడెం, కొత్తూరు, పద్మాపురం, కల్వల నాగారం, బట్టుపల్లి, వీరాపురం, గ్రామాలలో రైతుల పొడి దుక్కులు దున్ని, ఎప్పటిలాగే వర్షాల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. రుతుపవనాల రాక ఆలస్యమై వానలు కురియక రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లు, బావుల నీటి ఆధారం ఉన్న రైతులు విత్తనం నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే తడులు మళ్లించే ప్రయత్నం చేస్తున్నా ప్రస్తుతం ఎండ తీవ్రతకు ఆ ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. అక్కడక్కడ రైతులు భయంతోనే వరినారు కూడా పోస్తున్నారు. మొన్నటివరకు అకాల వర్షాలు, వడగళ్ల వానాలతో చేతికందిన పంటలు నష్టపోయిన రైతులు, ఈ వానాకాలం సీజన్ ప్రారంభంలోనే 3లో..

# ప్రగతి పథం.. 'స్తంభాద్రి' రథం

**ఖమ్మం, జూన్ 18(మనం బ్యూరో) :** తెలంగాణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం నగరం ఒకటి. నగర అభివృద్ధి నమూనాను ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నతాధికారులు పరిశీలించారు. ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు నగర స్వరూపాన్నే మార్చాయి. ముఖ్యంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవ, కృషితో నగరాభివృద్ధికి దండిగా నిధులు విడుదలవుతున్నాయి. ఆయన కృషితోనే ఏర్పాటైనా సుడా నేటికి మూడేళ్ల పూర్తి చేసుకుంది.





ఖమ్మం సుడా ఓ వైపు ఆదాయాన్ని సమకూర్చుకుంటూ మరో వైపు దశలవారీగా మంజూరవుతున్న నిధుల ద్వారా అభివృద్ధి పుంతలు తొక్కుతున్నది. మొదటి పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తై ప్రగతి పథంలో సాగుతున్నది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని సుడా పాలకవర్గ సభ్యులు, అధికారులకు దిశానిర్దేశం చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధిని ఆకాంక్షించి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ వెనువెంటనే కార్యరూపం దాల్చుతుండడం శుభపరిణామం కాగా, పెద్ద ఎత్తున నిధుల మంజూరు పట్ల ప్రజలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చరిత్ర పుటల్లో నిలిచేలా ప్రగతి తిలకం దిద్దారు. నగరం నలుచెరగులా అభివృద్ధి ముద్ర వేశారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఖమ్మం నగర రూపురేఖలు మార్చి వేశారు. చరిత్ర పుటల్లో నిలిచేలా ప్రగతి తిలకం దిద్దారు. నగరం నలుచెరగులా అభివృద్ధి ముద్ర వేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఖమ్మం నగర రూపురేఖలు మార్చి వేశారు. ఖమ్మం నగరం దేశంలోని ప్రధాన నగరాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. తద్వారా అన్ని రంగాల్లో పురోగతి సాధించడంతోపాటు ఉపాధి కేంద్రంగా మారింది.

రాష్ట్రంలోని పట్టణాలతో పాటు వాటి సమీప గ్రామాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యే నాటికి తెలంగాణలో కేవలం రెండు పట్టణాభివృద్ధి సంస్థలు మాత్రమే ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 10కి చేరింది. దేశంలో అత్యంత వేగంగా పట్టణీకరణ జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందున్నది. రానున్న కొన్ని సంవత్సరాల్లో సగం మంది తెలంగాణ ప్రజలు పట్టణాల్లోనే ఉంటారన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 8 పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాకు స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఖమ్మం కార్పొరేషన్ తో పాటు సమీప 46 గ్రామాల పరిధిలోకి తీసుకొని అక్టోబర్ 24, 2017న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చెరువులు, నాలాలు, కుంటలు, వాగులు, నదులు, ఉపనదులను పరిరక్షించడం సుడా బాధ్యత. పట్టణాలు, గ్రామాల్లో స్థలాలను వెంచర్లుగా వేసి విక్రయిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో కనీసం వెయ్యి ఎకరాల భూమిని వెంచర్లుగా వేసి కాలనీలు, వాణిజ్య భవన సముదాయాలకు అనువుగా అభివృద్ధి చేస్తున్నారు.

ఇన్నాళ్లూ గతుకులమయంగా ఉన్న రోడ్లన్నీ.. రయ్ రయ్ మనేలా మారిపోయాయి. రోడ్డు పక్కనే ఉన్న ముళ్లకంపలన్నీ మాయమై.. రంగురంగుల పూల మొక్కలు, పచ్చని చెట్లు పల్లెకు స్వాగతం పలుకుతున్నాయి. ఎక్కడికక్కడ పేరుకుపోయి దుర్వాసన వెదజల్లే చెత్తంతా.. ఉదయాన్నే డంపింగ్ యార్డుకు తరలుతున్నది. రోడ్లపై పారే మురుగునీరు అండర్ డ్రైనేజీల నిర్మాణంతో కనుమరుగైపోయింది.. అంతా సుడా చొరవతోనే.

మూడేళ్ళ కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రగతి దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుడాకు ఛైర్మన్ గా బచ్చు విజయ్ కుమార్ ను ఇతర 15 మంది సభ్యులతో కూడిన పాలకవర్గం నియమించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభివృద్ధి అడుగుల్లో సాగుతూ మంత్రితో కలిసి ప్రగతి ప్రస్థానంలో భాగస్వామ్యాలు అవుతున్నారు.

రాబోయే 20 ఏళ్లలో సుడా పరిధిలోని జనాభా 20 లక్షలకు చేరుకుంటుందని అంచనాతో విద్యా,వైద్యం, రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో పనులు పూర్తి కాగా పలు పనులు కొనసాగుతున్నాయి.

సుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు చేపట్టారు. రోడ్లు, డ్రెయిన్లు, లైటింగ్, బృహత్ ప్రకృతి వనం తదితర కార్యక్రమాలకు రూ.43.97 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్దేశించిన విధంగా 90% పనులు పూర్తి చేశారు.

సుడా పరిధిలోని గ్రామాల్లో సెంట్రల్ డివైడర్లు, సిసి రోడ్డు,సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణం చేసి గ్రామ స్వరూపాలు మార్చారు. దీంతో గ్రామస్తుల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అలానే మండలంలోని వి. వెంకటాయపాలెంలోనూ రూ.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు, డివైడర్ ను నిర్మించారు.

రఘునాథపాలెం కి మణిహారంగా 14 ఎకరాల సువిశాల స్థలంలో రూ.2 కోట్ల వ్యయంతో సుడా పార్క్, రాష్ట్రంలోనే తొలి బృహత్ పల్లెప్రకృతి వనంను సుడా అధ్వర్యంలో నిర్మించి పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేశారు.

మౌలిక సదుపాయాలు కల్పనలోనే కాదు రియల్ వ్యాపార రంగంలోనూ సుడా ప్రగతి పథంలో సాగుతున్నది. సుడా ఏర్పడక ముందు 10 ఏళ్ల లో లేఔట్లు ద్వారా స్థానిక సంస్థలకు గిఫ్ట్ చేయబడిన ఓపెన్ స్పేస్, గ్రీన్ బెల్ట్ స్థలాల వైశాల్యం 21.26 ఎకరాలు ఉంటే సుడా ఏర్పడిన 3 ఏళ్లలో స్థలాల వైశాల్యం షుమారు 100 ఎకరాలకు చేరుకుంది. ఇప్పటి వరకు79 వెంచర్లకు సుడా అనుమతులు మంజూరు చేసింది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. గతంలో పురపాలక సంఘాలను పట్టించుకునే వారే కరువు. సీఎం కేసీఆర్ చొరవ, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో అనేక నగరాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేస్తూ పట్టణాభివృద్ధి సంస్థలను సైతం బలోపేతం చేస్తున్నారు. గజిబిజి గందరగోళానికి చెక్ పెడుతూ భవిష్యత్తులో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చక్కని ప్రణాళికలను అందుబాటులోకి తెస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ముందు వరుసలో ఉన్న ఖమ్మంకు సుడా ప్రగతి బాటలో తోడై నిలుస్తుంది. పట్టణ స్థానిక సంస్థ పరిధిలోని పౌరులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రాథమ్యాలవారీగా పనులు చేస్తున్నారు.

## ముగిసిన ఫిట్టర్ ట్రైనీ కేటగిరి 1 పోస్టుల ఇంటర్నల్ రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మనం ప్రతినిధి) :** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న '114' ఫిట్టర్ ట్రైనీ కేటగిరి–1 పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు హాల్టికెట్లు జారీ చేయగా 70 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు హాజరైయ్యారు. ఈ వ్రాత పరీక్ష నిర్వహణ పూర్తిగా కంప్యూటర్ ద్వారా నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా, సెక్యూరిటీ, విజిలెన్స్ మరియు సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించినట్లు సింగరేణి ఉన్నతాధికారులు తెలిపారు. ముందుగా అభ్యర్థుల కంపెనీ ఐడెంటిటీ కార్డ్ మరియు ఆధార్ కార్డ్ లోని వివరాలను పరిశీలించి, మెటల్ డిటెక్టర్ లతో తనిఖీ చేసిన తరువాతనే పరీక్షా కేంద్రం లోని అనుమతించడం జరిగిందని,సింగరేణి మహిళా



డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జనరల్ మేనేజర్ పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య, జీఎం విజిలెన్స్ కె ప్రసాదరావులు పర్యవేక్షించారు. ఈ వ్రాత పరీక్ష ఫలితాలను సింగరేణి వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్ సిసిఎల్.కామ్ లోను మరియు సాయంత్రం హెడ్ ఆఫీస్ మెయిన్ గేట్ నోటీస్ బోర్డ్ లో ఉంచడం జరుగుతుందని జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య తెలియజేశారు. సింగరేణిలో ఏ ఎంపిక ప్రక్రియయైనా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లైతే వెంటనే వాటి ఆధారాలతో కూడిన సమాచారాన్ని చీఫ్ విజిలెన్స్ అధికారికి, డైరెక్టర్ (పా)కి, విజిలెన్స్ అధికారులకు, కంపెనీలోని ఏ ఉన్నతాధికారికి సమాచారం అందించినట్లైతే వెంటనే తగు చర్యలు తీసుకుంటామని జీఎం పర్సనల్ రిక్రూట్మెంట్ కె బసవయ్య తెలియ జేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం పర్సనల్ లు ధన్ పాల్ శ్రీనివాస్, వేణుగోపాల్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, డివైపిఎం నాగేశ్వర రావు, సీనియర్ పిఓ సంతోష్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎస్ఎస్ఓ పి వి ఎస్ శాస్త్రి, ఆర్సి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మనంప్రతినిధి) :** వరంగల్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిసిఆర్ బి లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మృతి చెందారు. వరంగల్– నర్సంపేట ప్రధాన రహదారిలో గీసుకొండ మండలం హర్షితండా వద్ద ఈ దుర్ఘటన జరిగింది. గీసుగొండ మండలం అనంతారంకి చెందిన కుమారస్వామి ఆదివారం కారులో వరంగల్ వస్తుండగా కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

## కలెక్టరేట్ లో నేటి ప్రజావాణి రద్దు

### – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 18 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ కు హరితోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమంలో అధికారులు భాగస్వాములు కావాల్సి ఉన్నదని ఈ కారణంగా నేడు జరగాల్సిన ప్రజావాణిని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, విజ్ఞాపనలు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ తెలిపారు.

## ఇంటింటి ఓటర్ సర్వేలో తహశీల్దార్



**బూర్గంపహాడ్, జూన్ 18 (మనం న్యూస్) :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, 18సంవత్సరాలు నిండిన వారు ఫామ్ 6 అప్లయ్ చేసుకోవాలని మండల పరిధిలోని సారపాకలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల వివరాలు తహశీల్దార్ భగవాన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు ఓటర్ జాబితాలో ఉన్నదో లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. 18. సంవత్సరాలు నిండిన వారు ఫామ్ 6 అప్లయ్ చేసుకోవాలి అని పూర్తి వివరాలు సమీప బిల్ఓ ల వద్ద అడిగి తెలుసుకోవచ్చు అని పేర్కొన్నారు.

## ఘనంగా మంచినీటి పండుగ వేడుకలు....



**అన్నపురెడ్డిపల్లి జూన్ 18 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో,తెలంగాణ మంచి నీళ్ల పండుగను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిషన్ భగీరథలో పనిచేస్తున్న సిబ్బందిని సన్మానించిన సందర్భంగా మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరు శాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ,రాష్ట్రంలో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోకెల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తూ ఫ్లోరైడ్ సమస్యను సమూలంగా నిర్మూలించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నున్న బసవయ్య, ఎస్ కే రహమదు,మండల అధికారులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'హాలో శుభోదయం' కార్యక్రమంలో జారే...

**అన్నపురెడ్డిపల్లి జూన్ 18 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో ఆదివారం హాలో శుభోదయం కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ అభ్యర్థి, జారె ఆదినారాయణ పాల్గొని ప్రతీ వీధి, ప్రతి ఇల్లు తిరుగుతూ, అందరినీ పలకరిస్తూ, వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యం పరిస్తితి గురించి అడిగి తెలుసుకుంటూ, వారిని పరామర్శిస్తు ఎలాంటి అవసరం వచ్చినా నాకు తెలియజేయగలరని, ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పర్సావెంకట్ ,పరకాల లక్ష్మారెడ్డి , వీరబోయిన నాగేశ్వరరావు, దుబ్బాకుల రాము , సర్పంచ్ కురం కృష్ణ, ఎంపీటీసీ కురం రాము, కళ్ళెం చెన్నారావు ,చెరుకు ప్రసాద్ , రాంరెడ్డి , శివ , శ్రీను , ప్రవీణ్ ,కోమటి గోపాలరావు , నల్లగొర్ల రాంబాబు , పరాంకుశం రాజా , మరీదు వేణు , లాలు , కోంద్రు రత్నం బాబు ,సవలం కృష్ణ , కోంద్రు సందీప్ , మెచ్చు వీరభద్రం,సవలం వెంకటేష్,సవలం చిన్నరాజు , కోంద్రు రవి , తాటి రమేష్,సోయం రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## టూ టౌన్ సిఐ రమేష్ ను సన్మానించిన రామవరం బేతనీయ బృందం

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం రెండవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బదిలీపై వచ్చి. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన, టి రమేష్ ను రామవరం బేతనియ ప్రార్థన మందిరం బృందం జిల్లా కోఆర్డినేటర్ బ్రదర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చంతో స్వాగతించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ ప్రజలకు ప్రాణ రక్షణ కలిగించడంలోనూ, ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పోలీసులు అందిస్తున్న సేవలు బహు ప్రశంసనీయమని, అభినందనీయమని బేతనియ చర్చ్ జిల్లా కోఆర్డినేటర్ బ్రదర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా రెండవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి రమేష్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో



ఎవరిని ఉపేక్షించేది లేదని బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేతనియ ప్రార్థనా మందిరం సంఘ పెద్దలుబ్రదర్ బి మోహనరావు, బ్రదర్ ఎస్ ఆకుల బ్రదర్ ఆర్ సైలస్, బ్రదర్ టైటస్, బ్రదర్ కే సామ్యూల్, విజయరాజ్, బ్రదర్ మాహలోన్, బ్రదర్ మురళి తదితరులు ఉన్నారు.

## ఏమి సాధించామని దశబ్ద ఉత్సవాలు చేస్తున్నారు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యార్లగడ్డ భాస్కరరావు

**దమ్మపేట, జూన్ 18(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ ప్రజాగర్జన బహిరంగ సభలో అనేక విషయాలు అనేక సమస్యలు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో పోరాటాలు చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాలైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్వరించి వారి పార్టీ కార్యక్రమాల కోసం రాష్ట్రంలో కేంద్రంలో అధికారాన్ని సొంతం చేసుకోవాలని చూస్తుంది తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాని రైతుల్ని గాని కార్మికులను గాని పట్టించుకోవట్లేదని రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అదేవిధంగా రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కూడా అదే విధంగా ప్రయాణం చేస్తుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మీద దృష్టి పెట్టకుండా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసుకోవటానికి చూస్తున్నారని తెలంగాణ దశాబ్ద ఉత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తున్నారని దళితులకు మూడెకరాలు భూమి ఇచ్చారా పోడు భూములకు పట్టాలిచ్చారా డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చారా సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చారా నిరుద్యోగాలకు ఉద్యోగాలు ఇచ్చారా రేషన్ కార్డులు ఇచ్చారా కొత్తగా పెన్షన్ ఇచ్చారా ప్రభుత్వ చౌక దోకానాల్లో నిత్యవసర వస్తువులు ఇస్తున్నారా ఆకాశాన్ని అంటుతున్న రేట్లు తగ్గించారా రైతులకి సబ్సిడీలు ఇస్తున్నారా రైతుకి రుణమాఫీ వర్తింప చేశారా



ఏమి చేశారని దశాబ్దపు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మీద దృష్టి పెట్టకుండా కాంట్రాక్టు పనులు మీద దృష్టి పెట్టి వాళ్ల కార్యకర్తలకు దోచిపెడుతున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు వచ్చేది ఎన్నికల కాలమని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కూడా ఇంటికి సాగనంపటం ఖాయమని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు తంగెళ్ళమూడి శివకృష్ణ సీనియర్ నాయకులు కుక్కల కుంట సత్యనారాయణ జాన్ బి దొంగ లక్ష్మీనారాయణ నల్లబోతుల నాగార్జున వీరలక్ష్మి నక్క నాగమణి గాజుబోయిన కృష్ణవేణి నల్ల ప్రసాద్ శివన్నారాయణ తుపాకుల శాంతి తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుడు గౌడి బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### – నివాళులర్పించిన సిపిఐ నేత సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మనం ప్రతినిధి):** పిడుగు పాటుకు గురై మృతి చెందిన గౌడి బాలరాజు (42) కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం, కారుకొండ గ్రామంలో బాలరాజు గృహంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాలరాజు మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భార్య రాణి 15 సంవత్సరాల కుమారుడు సాయి చరణ్, 8 సంవత్సరాల కూతురు శశి ప్రియ ఉన్నారని తెలిపారు. కులవృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్న యజమానిని కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని అన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన బాలరాజు కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించడంతో పాటుగా భార్య రాణికి ఏదైనా ప్రభుత్వ శాఖలో ఉద్యోగం కల్పించాలని సాబీర్ పాషా కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కళ్లెం సత్యనారాయణ, స్థానికులు, గౌడి చక్రయ్య, నాగయ్య, బాజోజు రవి తదితరులు ఉన్నారు.

## వానమ్మా..వానమ్మా..

(మొదటి పేజీ తరువాయి)

గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. పంటలు చేతికొచ్చే దశలో ఎలాంటి నష్టం జరగకుండా ఉండాలంటే వానాకాలం పంట సాగును నెల రోజుల ముందుకు తీసుకొచ్చి జూన్ మూడో వారం కల్లా వరినాట్లు వేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యవసాయ అధికా రులు క్షేత్రస్థాయిలో కూడా పంట కాలాన్ని ముందుకు తేవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే రుతుపవనాలు కాపాడకపోవడంతో వానాకాలం పంటల సాగు మరింత వెనక్కు వెళ్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

## ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట, జూన్ 18(మనం న్యూస్) :** దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వరావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు మరియు జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావున ు శాలువాతో సత్కరించారు అనంతరం పూర్ణకుంభందో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ ముత్యాలమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పోలే బోయిన సమ్మయ్యకు రేగా నివాళి



**కరకగూడెం జూన్ 18 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన పోలే బోయిన సాంబశివరావు దాదా సమ్మయ్య (60) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతుడి పార్దేవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావల సోమయ్య, సర్పంచ్ విశ్వనాథం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు చేయూత



**మణుగూరు జూన్ 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న విప్పలగుంపు గుత్తి కోయ ఆవాసంలో చేయూత ఫౌండేషన్ తరపున పాత దుస్తులను పేద వారికి అందజేశారు.సాటి మనిషికి చేతనయిన సహాయం చేయడం కూడా ఆ భగవంతునికి సేవ చేసినట్లేమానవ సేవనే మాధవ సేవ అనే నినాదం మంచి మార్పుకి విత్తనంలా మారి పేద ధనిక అసమానతలు లేని ఒక సమసమాజ వృక్షాన్ని నెలకొల్పాలనే ధ్యేయంతో సేవా కార్యక్రమాలను చేస్తున్నాం అని మణి కిరణ్,చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక సర్పంచ్ తాటి సావిత్రి హాజరయ్యారు.ఈ కార్యక్రమములో చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పంచాయతీ కార్యదర్శి మణి కిరణ్,చేయూత ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు కమల్ హాసన్,చేయూత ప్రతినిధి ఫిరోజ్,మాజీ సర్పంచ్ తాటి బిక్షం గ్రామస్థులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు యువకుడి మృతి



**కారేపల్లి రూరల్, జూన్ 18 (మనం న్యూస్)** ;వడదెబ్బకు యువకుడు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం రేలకాయలపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి మండలం రేలకాయలపల్లికి చెందిన అవివాహితుడు గుంపెన్న ప్రభాకర్ (35) శనివారం గ్రామంలో వ్యవసాయ కూలీ పనికి వెళ్ళాడు. సాయంత్ర వడ దెబ్బ తగిలి నిరసంతో వాంతులు చేసుకున్నాడు. గ్రామంలోనే ఆర్ఎంపీ వైద్యం చేయించుకున్నాడు. ఆదివారం తీవ్రమైన జ్వరం, వాంతులు కావటంతో అతనిని ఇల్లందు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోన మృతి చెందారు

## మున్సిపల్ చైర్మన్, కమిషనర్లను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి జూన్ 18(మనం న్యూస్) :**సత్తుపల్లి మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో టీ.ఎస్. బీ .పాస్ అవార్డు రావడం పట్ల సత్తుపల్లి పురపాలక సంఘం పాలకవర్గానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందనలు తెలిపారు.ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్,కె సుజాత ని శాలువా,మొమెంటోతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు , పురపాలక సంఘం అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు,.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో నిబంధనల ప్రకారం ఉన్నవారికి త్వరితగతిన భవన నిర్మాణ అనుమతుల ఇవ్వడం అభినందనీయమని,తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు సందర్భంగా రాష్ట్రస్థాయిలో 8 విభాగాల్లో ఉత్తమ అవార్డులు అందజేయగా, భవన నిర్మాణ అనుమతుల మంజూరులో సత్తుపల్లి మునిపాలిటీకి -టీఎస్ బీ పాస్ అవార్డు రావటం హర్షించదగ్గవిషయమన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ , సీడీఎంఏ సత్యనారాయణలు



పట్టణ ప్రగతిలో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు,ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు దేవరపల్లి ప్రవీణ్, షేక్ చాంద్ పాషా ,అద్దంకి అనిల్, గుండ్ర రఘు, షేక్ నాగుల్ మీరా, నాయకులు నరుకుళ్ళ శ్రీను, వేములపల్లి మధు, ఘఫార్ ఖాన్, కంటే అప్పారావు, నడ్డి ఆనందరావు,రాజ్ కుమార్,తెలగారపు సతీష్,వీరేంద్ర, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## సిపిఎం సీనియర్ నాయకుడు వేగినాటి మృతి.....

### నివాళులర్పించిన తమ్మినేని,పోతినేని పలువురు నాయకులు...



**ఖమ్మం రూరల్, జూన్ 18 (మనం న్యూస్):** మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు,ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యుడు వేగినాటి వెంకటేశ్వర్లు (73) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.వెంకటేశ్వర్లు మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర దిగ్భ్రాంతికి గురై వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు.వెంకటేశ్వర్లు జీవితాంతం ఎర్రజెండా అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు.వెంకటేశ్వర్లతో తనకున్న బంధాన్ని,జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మృతునికి భార్య సత్యవతి,ఇద్దరు కుమారులున్నారు.వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, కల్యాణం వెంకటేశ్వరరావు,భూక్య వీరభద్రం,్ వె. విక్రమ్,మాదినేని రమేష్,ఝాన్సీ, బండారు రమేష్,తుమ్మ విష్ణు,యర్రా శ్రీనివాసరావు,మీరా,నవీన్ రెడ్డి,సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు,సిద్ధినేని కోటయ్య,అఫ్రోజ్ సమీనా,ఖయ్యుము,ఆంధ్రా బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు పి.మోహన్ రావు,పి.సంగయ్య, తమ్మినేని వెంకట్రావు,కమలమ్మ,ఉమ,ఖమ్మం కార్పొరేటర్లు యల్లంపల్లి వెంకట్రావు,బుర్రి వెంకట్ కుమార్,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహా,సీనియర్ నాయకులు మోటమర్రి జగన్ మోహన్ రావు,ఏఎస్ కుమార్,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నామా లక్ష్మీనారాయణ,వేముల సదానందం,నందిగామ కృష్ణ,ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకులు పిట్టల రాంబాబు,జాజుల నాగేశ్వరరావు, తెలంగాణ సాహితీ రాష్ట్ర కన్వీనర్ కే.ఆనందచారి,బి.వి.కే ఇంచార్జ్ వై.శ్రీనివాసరావు, వాసిరెడ్డి వీరభద్రం,మధు విద్యాసంస్థల అధినేత మల్లంపాటి వీరభద్రం,జెవివి నాయకులు అలవాల నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు దోనోజు లక్ష్మయ్య, పాపయ్య, షేక్ రంజాన్,ఖాసీం,ఇతరులు కన్నెకంటి నర్సయ్య,జోజి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల లయన్స్ క్లబ్ జి ఎల్ టి వైస్ కో ఆర్డినేటర్ గా తారప్రసాద్

**మణుగూరు, జూన్ 18 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ మణుగూరు పాస్ట్ ప్రెసిడెంట్, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అమ్మ నాన్న వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు నిర్వాహకులు అయిన భూక్యా.ప్రసాద్ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల వైస్ కో ఆర్డినేటర్ గా ఎన్నికై ఈ రోజు ఖమ్మం తబలా కన్వెన్షన్ నందు , 320ఈ జిల్లా గవర్నర్ శివ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన మొదటి ప్రిలిమినరీ క్యాబినెట్ సమావేశంలో పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర లయన్స్ క్లబ్ చైర్మన్ తీగల మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ మహిళా కావడం ఈ 2023-24 సం యొక్క ప్రత్యేకత అని... ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు 28 సంవత్సరాలు దాటిన సందర్భంగ లయన్స్ క్లబ్ మణుగూరు మహిళా స్టార్స్ నూతన క్లబ్ ను నెలకొల్ప నున్నామని, మొదటి క్యాబినెట్ సమావేశంలో తార ప్రసాద్ నిర్ణయం తీసుకున్నారు . ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ , గోపాల రెడ్డి మాట్లాడుతూ తార ప్రసాద్ కుటుంబ సభ్యులు చేస్తున్న బాధ్యతాయుతమైన సేవలు నూతనంగా లయనిజం లో జాయిన్ అయ్యే వారికి ఆదర్శం అని అన్నారు. లయన్స్ క్లబ్ 2023-24




గవర్నర్ శివ ప్రసాద్, మణుగూరు మండలం నందు...నూతనంగా మహిళా లయన్స్ క్లబ్ నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ కృష్ణ మోహన్ లయన్స్ క్లబ్ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ,లయన్ లీడర్స్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ దేశంలోనే ఒక వినూత్నమైన పథకం

## ఉత్సవాలకు హాజరైన తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ జూన్ 18,(మనం న్యూస్):** తల్లాడ మండలం కనకగిరి హిల్స్ వాటర్ గ్రిడ్ లో జరిగిన ఆరు మండలాల తల్లాడ,కల్లూరు, వేంసూరు,పెనుబల్లి,ఏన్కూరు, జూలూరుపాడు మండలాల పరిధిలోగల వాటర్ గ్రిడ్ నందు తెలంగాణ దశాబ్ద ఉత్సవాలు ఘనంగా జరిగినాయి ఈ దశాబ్ద ఉత్సవాల్లో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారికి వాటర్ గ్రిడ్ అధికారులు గ్రిడ్ ద్వారా ఏరకంగా నీటిని శుద్ధి చేయడం జరుగుతుందో ఏ దశలో నీటిని శుభ్రపరుస్తూ ప్రజలకు అందించటం జరుగుతుందో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకు వివరించినారు అనంతరం వాటర్ గ్రిడ్ ప్రాంగణంలో దశాబ్ద ఉత్సవాలు జరిగినాయి దశాబ్ద ఉత్సవాల్లో మన తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,పెనుబల్లి ఎంపీపీ లక్కినేని అలేఖ్య ఆరు మండలాల్లో ఉన్న సర్పంచులుపాల్గొన్నారు విశిష్టతను తెలంగాణ రాష్ట్ర మంతట మిషన్ భగీరథ ఇంటింటికి నల్ల ఇచ్చి గొప్ప మనసున్న ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న మన ముఖ్యమంత్రిగా కెసిఆర్ మిగిలారని ఈ పథకాల రూపకల్పన కేసీఆర్ మానస



పుత్రికలయిన ఆణిముత్యాలలో ఒకటైన మిషన్ భగీరథ కార్యక్రమం౽ పై వేదిక మీద ఉన్న నాయకులు వివరించడం జరిగింది. అనంతరం మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్న గ్రామపంచాయతీ సర్పంచులను సన్మానించినారుఈ కార్యక్రమంలో వాటర్ గ్రిడ్ డిఈ, అసిస్టెంట్ ఇంజనీర్లు, సూపర్వైజర్లు,ఆర్డబ్ల్యూఎస్ క్షేత్రస్థాయి సిబ్బంది, ఆరు మండలాల ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 20న మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం....



**వైరా, జూన్ 18(మనం న్యూస్ )**మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని 350 మంది తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం జూన్ 20వ తేదీ మంగళవారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు 'రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్ రావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తలు, రక్త దాతలు స్పందించి ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు వాసవి కళ్యాణ మండపానికి వచ్చి రక్త దానం చెయ్యాలని, ఇతరుల ద్వారా చేపించాలని, మానవతా దృక్పథంతో తలసేమియా బాధిత పిల్లలకు తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

# తుపాకీ కాల్పుల్లో గాయపడిన శాంతిని పరామర్శించిన రాంమ్మూర్తి నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని బొజ్జా తండా గ్రామపంచాయతీ లోని పూల్లుడు తండాకు చెందిన లావుడియా శాంతి (బుజ్జి) కొన్ని రోజుల క్రితం నాటు



తుపాకీ తూటాలకు గాయపడగా, ఈ ప్రమాదంలో శాంతి వెన్నుపూసకు బలమైన గాయం అవ్వడం వలన మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి లావుడియా శాంతి ను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ఇచ్చి,ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అనంతరం డాక్టర్లతో మాట్లాడిన రాంమ్మూర్తి నాయక్ శాంతికు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఖమ్మం మాజీ కార్పొరేటర్ ఎస్ కె ముస్తఫా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ నవీన్ రాథోడ్ పాల్గొన్నారు.

# ఘనంగా మంచినీళ్ల పండుగ వేడుకలు

## పాల్గొన్న కొండబాల కోటేశ్వరరావు

**ఎర్రుపాలెం, జూన్18 (మనం న్యూస్)**:తెలంగాణరాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆవరణంలో మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మండలం ఎంపీపీ దేవరకొండ శిరీష , స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు వైస్ ఎంపీపీ సూరనేని రామ కోటేశ్వర రావు , స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి ఆలియాస్ కత్తులు , మండల పార్టీ




అధ్యక్షులు పంబి సాంబశివరావు, సీనియర్ నాయకులు చాలా రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. మంచినీటిని తెలంగాణ ప్రభుత్వం శుద్ధి చేసిన నీళ్లను 54 వేల కిలోమీటర్లు మేర పైపులైన్ ద్వారా ప్రజలకు అందరకు ఇంటింటికి నల్లాల ద్వారా అందిస్తున్న ఏకైక రాష్ట్రం భారతదేశం మొత్తం మీద ఒక్క తెలంగాణ రాష్ట్రమని సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు కొనియాడారు. మిషన్ భగీరథ ద్వారా మహిళలు బిందెలు తీసుకొని రోడ్డుమీదకు రావద్దని ఉద్దేశంతోటి మంచి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయిస్తున్నారని తెలిపారు. గతంలో ఆర్డబ్ల్యూఎస్ నుంచి నీటిని సప్లై చేసినారు ఇప్పుడు ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టాలని ఉద్దేశంతో మిషన్ భగీరథ వాటర్ ద్వారా ప్రజలకు నీళ్లు అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ,ఈ ఓ ఆర్ డి ,స్థానిక ఎస్సై సురేష్, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు , కోఆప్షన్ సభ్యులు షేక్ బాబూషా , యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి , మహిళా మండల అధ్యక్షురాలు పులి శిరీష ,స్థానిక పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరావు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు , టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము , కార్యదర్శి షేక్ హుస్సేన్ , మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుపాలెం శ్రీపాలశెట్టి తిరుపతిరావు , భీమవరం గ్రామ శాఖ అధ్యక్షులు చినబాబు , మండల రైతు కమిటీ నాయకులు కత్తి రవి, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి , మాజీ మధిర వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ ,దేవరకొండ చిరంజీవి, ఇమాం సాహెబ్ , రాబాబు , నరేందర్ రెడ్డి , పోతయ్య, గుర్రాల పుల్లారెడ్డి , కృష్ణ , బుడిగెల్లి ప్రకాష్ , పులి నాగయ్య , సగ్గుర్తి ప్రభాకర్ రావు , పెగళ్ళపాడు గ్రామ శాఖ సగ్గుర్తి వెంకటరత్నం, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం మిషన్ భగీరథ వాటర్ సప్లై వర్కర్స్ కి చిరు సన్మానం చేసినారు వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

# దశాబ్దాల నీటి గోస తీర్చిన మిషన్ భగీరథ

## మండల వ్యాప్తంగా ఘనంగా మంచి నీటి పండగ

**ఆళ్లపల్లి, జూన్ 18 (మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని తిర్లాపురం, చెలగట్ట పాతూరు, గ్రామాలలో మంచినీటి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏ ఈ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడే వారని నేడు మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన సురక్షమైన నీటిని ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి



గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకమును ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం విజయవంతం

**వైరా, జూన్ 18(మనం న్యూస్ ):** బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నేల మూడోవ ఆదివారం జరిగే వైద్య శిబిరం విజయవంతం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు చీకటి భారవి బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర వాతావరణ మార్పులు ప్రజల జీవన విధానం తోపాటు ఆరోగ్యం పై ప్రభావితం చేస్తుంది అని అన్నారు, ప్రపంచంలో అత్యంత బాధాకరమైన ఆహార సంక్షోభం వచ్చే పరిస్థితి నిపుణులు సూచిస్తున్నారు అని ఆహార ఉత్పత్తి పైన గుత్తాధిపత్యం కార్పొరేట్ సంస్థలు సాధిస్తే స్వాతంత్ర్యం పూర్వం కరువు కాటకాలు మరో సారి భారత దేశం చవిచూడాల్సి ఉంటుంది అన్నారు, వైద్య రంగంలో ప్రగతి మరింత సాధించాల్సింది ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారవి పిల్లలు మర్రి సుబ్బారావు, వైద్య శిబిరం కు హాజరైన ప్రజలకు వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో



తోట నాగేశ్వరరావు యనమద్ది రామకృష్ణ, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, గుడిమెట్ల రజిత మాదినేని రజినీ అనుమోలు రామారావు,మల్లెంపాటి ప్రసాద్, కంభంపాటి సత్యనారాయణ శీలం నారాయణ రెడ్డి, మందడుపు నాగేశ్వరరావు,కోటి రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ కార్మికుడిగా అవార్డు గ్రహీతకు సన్మానం

**మణుగూరు, జూన్ 18 (మనం న్యూస్) :** సింగరేణి కాలరీస్ ఎస్సీ అండ్ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ అండ్ పిసి లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ కార్మికుడిగా బండారి జయరాజు అవార్డు తీసుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం సాధించిన అనేక హక్కుల విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు కుమారస్వామి, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాజీపేట కృష్ణ, ఏరియాలైజన్ ఆఫీసర్ ఎం నరసింహారావు. బ్రాంచ్ సెక్రటరీ లు మధుబాబు. పాపారావు.ఏరియా చీఫ్ ఆర్గనైజర్ దాట్ల సందీప్ కుమార్. జాయింట్ సెక్రటరీలు గంగాధర్. కిషోర్ బాబు బ్రాంచ్ కమిటీ మెంబర్స్ అశోక్ కుమార్, ప్రమోద్,చంద్రశేఖర్ ,తాండ్ర కుమార్, షడ్రక్ బాబు శివ ప్రసాద్ , గోపి తదితరులు పాల్గొన్నారు





## మనం మహబూబాబాద్

# మోడీ సర్కార్ పేదలకు వ్యతిరేకం



**– బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ లోనూ పేదలపై దాడులే...**
**– భారత దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులు**
**– సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్**

**మహబూబాబాద్, జూన్ 18 (మనం న్యూస్) :** మోడీ సర్కార్ పేదలకు వ్యతిరేకమని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకై సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బస్సు యాత్రను బృందకరత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఆవేదన వ్యక్తం చేశారు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ తరం ప్రజలపై ఉందని అన్నారు. దేశంలో పేద ప్రజలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. దేశంలో ప్రజలకు అత్యవసరమైన సమస్య ఇంటి స్థలం సమస్య అన్నారు. రాజ్యాంగం ప్రతి మనిషికి జీవించే హక్కు కల్పించిందన్నారు. హక్కు అంటే మనిషి బ్రతికుంటడమే కాదని కూడు గుడ్డ నీడ అందరికీ ఉన్నప్పుడే సమానంగా అందినప్పుడే నిజమైన సమానత్వం వస్తుందన్నారు అప్పుడే ప్రతి వాడికి గౌరవంగా జీవించే హక్కు కలుగుతుందన్నారు సమానత్వం అనేది పేదలలో ఉంది కానీ పెట్టుబడిదారుడు పశువులు పంటచేలను వేసినట్లు దేశ సంపదను మెస్తున్నరన్నారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో 40 శాతం దళిత గిరిజనులున్నరనిఉన్నారని వారికి సామాజిక అవసరాలు కల్పించలేక పోతున్నారని అన్నారు 70 సంవత్సరాల అమృత్సర్ ఉత్సవాలు జరుపుకోవడం ఇదేనా అని అన్నారు. కార్పొరేట్, పెట్టుబడిదారులు ఒక్కరోజు వేతనం 12600 కోట్లు ఉంటే ఒక సామాన్య మహిళా కూ లి 250 రూపాయలు ఉండడం ఎంతవరకు సమంజసమని అన్నారు. బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ లో కూడా పేద ప్రజలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్లలో కూడా పేదల ఇల్లు వేసుకున్న స్థలాల్లో బుల్డోజర్లు పెట్టి పేదల ఇండ్లను కుల్చివేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిజెపికి వ్యతిరేకమని అంటూనే తెలంగాణ లో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు.అందుకు సీ పీ ఎం ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఎనిమిది లక్షలతో పేదలకు ఇల్లు కట్టిచ్చిస్తుందని అన్నారు.కేరళ లో ఆదివాసీల భూములకు పట్టాలిస్తున్నారని తెలిపారు .కేరళ ప్రభుత్వంలో ఎలాంటి దక్షిన్యాలకు తావు లేదని అన్నారు. ఎందుకంటే అక్కడ ఎర్రజెండా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని అన్నారు. ఈడి సిబిఐ దాడులు జరిపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఇంటి స్థలాల పోరాటాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు. పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు అందే వరకు పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పోరాటంలో గాయపడిన మహిళలను ఓదార్చి ధైర్యపరిచారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు తరుగుతుండగా పేదలు వేసుకున్న గుడిసెలను పీకేయడం శోచనీయమన్నారు. మహిళలు గుడిసెలు వేసుకుంటే వారికి రక్షణ కల్పించేది పోయి వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. మహిళా దినోత్సవాలు జరుపుకునేది మహిళలను వారిపై దాడులు చేసేందుకే నా అని ప్రశ్నించారు.



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐదువేల ఎకరాల ప్రభుత్వ భూ మి ఆక్రమణకు గురి అయితే అధికారులు పాలకులు ఏం చేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ చేస్తున్న వ్యాపారుల చేతుల్లోకి భూమి వెళ్తుందని వాటిని పేదలకు పంపిణీ చేయాలని పేదల గుడిసెలు వేసుకుంటే వాటిని పీకేస్తారా అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షమా భూకబ్జాదారుల పక్షమా తెలుసుకోవాలని అన్నారు. పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు అందే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డిజి నరసింహారావు, భాస్కర్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు భారతి ,మహిళా సంఘం నాయకురాలు మల్లు లక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాజయ్య శెట్టి వెంకన్న శ్రీనివాస్ మండ రాజన్న ,అశోక్ కుంట ఉపేందర్, రామ్మూర్తి, సీతారాం నాయక్, సూర్ణపు సోమయ్య బస్సు జాత సభ్యులు టీ స్కై లాబ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి వెంటే నా ప్రయాణం : బానోత్ ప్రభాస్ నాయక్

**– డోర్నకల్ నియోజకవర్గంలో మారనున్న సమీకరణాలు**



**తొర్రూరు, జూన్ 18( మనం న్యూస్):** తెలంగాణలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటే తన ప్రయాణమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో భారీ చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరనున్నాడనే విషయం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిర్కరించిన తర్వాత ఆయనకు రాష్ట్రంలోని మిగతా ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు లభించాయి. బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా చేయటమే తమ ఏకైక లక్ష్యమని తెలిపిన పొంగులేటి.. అందుకు ఏ పార్టీ అయితే సరైనదో దాంతోనే జట్టు కట్టేందుకు తనతో పాటు తనను నమ్ముకుని ఉన్న మిగతా ముఖ్య నాయకులు కూడా సిద్ధంగా ఉన్నారని ఇటీవల స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలపై తన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో ఖమ్మంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్ తో యుద్ధం ప్రకటిస్తానని ఇప్పటికే పొంగులేటి ఓ స్టేట్మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనీయబోనని సవాల్ విసిరారు. అందరూ భాగంగా ఈనెల ఆఖరిలో డోర్నకల్ నియోజకవర్గం లోని తన అనుచరులతో భారీగా చేరికలు ఉంటాయని బానోత్ ప్రభాస్ నాయక్ తెలిపారు.

## తహశీల్దార్పై దాడి



**మహబూబాబాద్, జూన్ 18 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబా బాద్ మండల తాసిల్దార్ ఇమాన్యుల్ పై ఆదివారం ఒకరు దా డికి పాల్పడ్డారు. మహబూబా బాద్ పట్టణ శివారులోని 255 సర్వే నంబర్ లో కోర్టు భావన నిర్మాణానికి స్థల పరిశీలన చేయడానికి తాసిల్దార్ వెళ్లారు స్థానిక గిరిజన యువకులు దాడి కి పాల్పడ్డారు. డాడీకి పాల్పడిన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు.ఎమ్మార్వో ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి వరం

## కలెక్టర్ విపి గౌతమ్

## జీళ్లచెర్వు మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ వద్ద మంచినీళ్ల పండుగ



**ఖమ్మం, జూన్ 18(మనం బ్యూరో):** ప్రభుత్వం సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరమని, శుద్ధి చేసిన నాణ్యమైన నదీ జలాలను ప్రభుత్వం ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ళ పండుగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 3 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, 34 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల అన్ని ఆవాసాలకు శుద్ధమైన త్రాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో 900 వాటర్ ట్యాంకులు ఉండేవని, 3 సంవత్సరాలలోనే 300 కొత్త వాటర్ ట్యాంకులు నిర్మించుకున్నామన్నారు. ప్రతి మారుమూల ప్రాంతానికి సహా త్రాగునీరు రోజు సరఫరా అవుతుందన్నారు. గతంలో ప్రతి వేసవికాలం త్రాగునీటికి వేసవి కార్యాచరణ ప్రణాళిక చేసి, తాత్కాలిక నీటి సరఫరా కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసేదని, ఇప్పుడు త్రాగునీటికి ఏ సమస్యలు లేవని అన్నారు. గతంలో త్రాగునీటికి ధర్నాలు అయ్యేవని, ఇప్పుడు ఎక్కడా ధర్నాలు లేవని ఆయన తెలిపారు. గ్రామాల్లో గుట్టల మీద ట్యాంకులు కట్టి, అందులోకి నీరు నింపి, గ్రావిటీ ద్వారా ఇంటింటికి పంపిణీ అవుతున్నట్లు ఆయన అన్నారు. బోర్ వాటర్ సురక్షితం కాదని, నదుల నీరు మంచిదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి టర్మ్ లోనే త్రాగునీటి సమస్య తీర్చడానికి మిషన్ భగీరథ చేపట్టి, పూర్తి చేసిందని ఆయన అన్నారు. అంగన్వాడీలు, అన్ని బడులు, కెజిబివిలు, గురుకులాల్లో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఐడిఓసి లో మిషన్ భగీరథ నీటిని త్రాగుతున్నట్లు ఆయన తెలిపారు. నీటిని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఎన్నో దశల్లో శుద్ధి చేసి, అన్ని పరీక్షల తర్వాత త్రాగునీటికి సరఫరా చేస్తారన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు వచ్చినప్పటి నుండి ఫుడ్ పాయిజన్, టైఫాయిడ్, కలరా లేవని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను సందర్శించి, నీటి శుద్ధిని స్వయంగా పరిశీలించి, ప్రజల్లో మిషన్ భగీరథ నీటిపై అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, త్రాగడానికి గుక్కెడు నీటికోసం తపించిన తెలంగాణ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించడం అద్భుతమని అన్నారు. మిషన్ భగీరథ పథకం ఒక అద్భుతమైన పథకమని, భావి భారత ప్రజలకు ఎంతో ఉపయోగపడే పథకమని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి మంచి నీరు, ఫ్లోరైడ్ రహిత నీరు అందించడానికి ముఖ్యమంత్రి ఆలోచించి మిషన్ భగీరథ పథకం తెచ్చారన్నారు. రాష్ట్రంలో 24500 గ్రామాలకు, 121 మునిసిపాలిటీలకు శుద్ధమైన తాగునీరు ఈ పథకం ద్వారా అందిస్తున్నారన్నారు. వాజేడు, వెంకటాపురం ప్రాంతాల్లోని కొండల మీది కోయలకు మిషన్ భగీరథ నీరు అందుతున్నదని ఆయన తెలిపారు. గతంలో కావేడ్లు మోసెదని, బిందెలతో బోరింగ్ ల వద్ద కొట్లాటలు జరిగేవాని, ఇప్పుడు ఆడబిడ్డలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దే ట్యాప్ ద్వారా త్రాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలు మిషన్ భగీరథ నీరు త్రాగేలా ప్రజాప్రతినిధులు చైతన్య పరచాలన్నారు. ప్రజలకు త్రాగునీరు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని, బీబీసీ డాక్యుమెంటరీ ప్రసారం చేసిందని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, పాఠశాలల పిల్లలను గ్రిడ్ ల సందర్శన చేయించాలన్నారు. తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఇంటింటికి త్రాగునీరు అందిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వేసవి కాలంలో గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే ఖాళీ బిందెల ప్రదర్శనలు , నిరసనలు ఉండేవని, నేడు అటువంటిది ఎక్కడా లేదని అన్నారు. ఇంత పెద్ద వ్యవస్థ నిర్వహణ సమయంలో చిన్న, చిన్న ఇబ్బందులు వస్తాయని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మంచి నీటి పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 2014 తో బేరీజు వేసుకుంటే రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. సిసి రోడ్లు వేసేప్పుడు పైప్ లైన్ ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణీకరణ లో భాగంగా ఏర్పడుతున్న క్రొత్త హాబీటేషన్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. వారానికి ఒక పాఠశాల పిల్లలను గ్రిడ్ సందర్శన చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులను ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు గ్రిడ్ ను సందర్శించి నీటి శుద్దీకరణ, సరఫరా ప్రక్రియను పరిశీలించారు. మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్ వారికి నీటి శుద్ధి ప్రక్రియ అంచెలను చూపిస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, పాలేరు నియోజకవర్గ మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, డిసిసిబి డైరెక్టర్, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ మంచినీళ్ల పండుగ



**ఏన్కూరు, జూన్ 18(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మంచినీళ్ల పండుగ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏన్కూరులో మిషన్ భగీరథ అధికారులు శుద్ధ జల ప్రాముఖ్యత, పోషక లవణాల గురించి ప్రజలకు ప్రయోగాత్మకంగా వివరించారు. మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. భగీరథ నీటిని సేవించాలని అవగాహన కల్పించారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ నవీన్ కుమార్, ఏఈ సురేష్, సూపర్ వైజర్ శరత్, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న పోలీసులు

## అనారోగ్యానికి గురైన మహిళకు ఆర్థిక సహాయం



**తల్లాడ, జూన్18,(మనం న్యూస్):** అనారోగ్యానికి గురైన నిరుపేద వితంతు మహిళకు ఆర్థిక సహాయమందించి పోలీసు కానిస్టేబుళ్ళు దాతృత్వాన్ని చాటుకున్నారు. అపదలో ఉన్నవారికి తరుచూ తమవంతు సహాయాన్ని అందించడంలో తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్ళు ముందుంటున్నారు.మల్లవరం గ్రామానికి చెందిన వితంతు మహిళ ఉడల ఆదిలక్ష్మి నరాల సంబంధిత వ్యాధితో ఆనారోగ్యానికి గురైంది.కూలీ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించే ఆదిలక్ష్మి ఆకస్మాత్తుగా ఆనారోగ్యానికి గురై ఖరీదైన చికిత్స పొందాల్సి వచ్చింది.దీంతో సరైన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడటంతో గమనించిన స్థానిక పోలీసు కానిస్టేబుళ్లు తమవంతు సహాయమందించేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు ఆదివారం రూ.40వేలు నగదును ఆదిలక్ష్మికి కానిస్టేబుళ్లు అందజేశారు.

# కోర్టు సమస్యలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతి



**మధిర,జూన్ 18(మనం న్యూస్):** భవనగిరిలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మూడవ మహా సభల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ కి మధిర కోర్టు సమస్యలపై వినతిపత్రం సమర్పించి, మధిర కోర్టు నూతన భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరిన మధిర కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బోజడ్ల పుల్లారవు, చావలి రామరాజు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు సీనియర్ న్యాయవాదులు సుంకు మోహన్ దాస్, దిరిశాల జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

# ఊరూరా పుస్తక ప్రదర్శన: జూలూరు గౌరీశంకర్



**ఖమ్మం కల్చరల్, జూన్ 18(మనం న్యూస్) :** ఊరూరా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తామని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గత వారం రోజులుగా లకారం ట్యాంక్ బండ్ వద్ద వైభవంగా సాగిన పుస్తక మహోత్సవం ఆదివారం సాయంత్రం ముగిసింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో పుస్తకం కీలకంగా మారుతుందని, అందుకు గ్రామ గ్రామానికి పుస్తక ప్రదర్శనను తీసుకువెళ్తామని, దాంతో గడప గడపకు పుస్తకం చేరుతుందన్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చిన గాడ్జెట్లు ఎన్ని ఉన్నా పుస్తకాన్ని మించిన జ్ఞాన భాండాగారం లేదన్నారు. వినూత్న ఆలోచనలు రావాలంటే పుస్తకాలను తప్పకుండా చదవాలని, తల్లితండ్రులు పిల్లలను పాఠకులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ప్రముఖ కవి ప్రసేన్, కవి సీతారాం, ఐ.వి రమణారావు, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, వి. దామోదర్, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

## టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, జూన్ 18(మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా నేడు మిషన్ భగీరథ ఉత్సవాలు జరుగుతున్నారని, ఇది బోగస్ భగీరథ అని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు.పాలేరు నియోజకవర్గంలో ఎ గ్రామాంలో కూడా మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన మంచినీరు ఇవ్వడం లేదు,తాగడం లేదు,అదే తాగితే స్థానిక శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా 5రూ,10రూ, ఎందుకు కొనుగోలు చేస్తున్నారు, దీనిని సమాధానం చెప్పి ఉత్సవాలు చేయండి, ఇంటి ఇంటికి నల్ల అంటు ప్రజలను మభ్య పెడుతూ, ఉత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటు, ఉత్సవాల పేరిట



ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందిని, మీరు ఎన్ని నాటకాలు ఆడినా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామే అని అన్నారు..